ఇదేం కమిషన్.. మీదేం విచారణ!

మొదటిపేజీ తరువాయి...

సుదీర్ఘ లేఖను కమిషన్‌కు పంపించారు. కమిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు.

జస్టిస్ నర్సింహారెడ్డి

చట్టం ప్రకారమే మా నిర్ణయాలు

తమ ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి తెలంగాణ విద్యుత్తు రంగం ఎంతటి తీవ్ర సంక్షోభంలో ఉందో, రైతులు, పారిశ్రామికవేత్తలు, గృహ వినియోగదారులు, వివిధ వర్గాల ప్రజలు కరెంటు లేక, కోతలతో, కొరతలతో ఎంత అవస్థపడ్డారో కేసీఆర్ ఆ లేఖలో గుర్తుచేసారు. ఈ సంక్షోభం నుంచి తెలంగాణ ప్రజలను బయటపడేసేందుకు ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకున్నదనీ, ఎలక్ట్రిసిటీ యాక్ట్-2003లోని నిబంధనలను సంపూర్ణంగా అనుసరిస్తూ తీసుకున్న ఈ నిర్ణయాలకు అన్ని రకాల అనుమతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఆమోదాలు ఉన్నాయని వివరించారు. అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ తెలంగాణ ఈఆర్సీ ఆమోదించిన సంగతిని గుర్తుచేశారు. సివిల్ కోర్టుతో సమానమైన ఈఆర్సీ క్వాసీ జ్యూడీషియల్ బాడీ (న్యాయ ప్రాధికార సంస్థ) అనీ, అది ఇచ్చిన తీర్పులపై ఎగ్జిక్యూటివ్ విభాగమైన ప్రభుత్వం ఎలా విచారణకు ఆదేశించగలదని ప్రశ్నించారు. ఈఆర్సీ తీర్పులపై ఎవరికైనా అభ్యంతరాలుంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ ఫర్ ఎలక్ట్రిసిటీ (ఆప్టెల్)కు అప్పీలు చేసుకోగలుగుతారని, అక్కడ కూడా పరిష్కారం కాకపోతే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవాల్సి ఉంటుందని, అందువల్ల విచారణ కమిషన్ వేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని, విద్యుత్తు చట్టం -2003 దీన్ని స్పష్టంగా పేర్కొన్నదని, అందువల్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ చట్ట ప్రకారం చెల్లదని లేఖలో పేర్కొన్నారు. కమిషన్ ఏర్పాటే చట్ట విరుద్ధమైనప్పుడు, జస్టిస్ నర్సింహారెడ్డి విచారణ జరపడమనేదే చెల్లదని, అందువల్ల దాని ముందు హాజరయ్యే ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టంచేశారు. అదీగాక ఒక విచారణ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, ఎంక్వైరీ ఇంకా పూర్తి కాకుండానే జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి.. ఇప్పటికే తప్పు జరిగిపోయింది, ఆర్థికంగా ఎంత నష్టం వాటిల్లిందో మాత్రమే లెక్క వేయాల్సి ఉందన్నట్టుగా మాట్లాడటంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలనే ముందస్తు వైఖరితోనే జస్టిస్ నర్సింహారెడ్డి ఉన్నట్టు ఈ నెల 11న నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటలు స్పష్టంచేశాయని, అందువల్ల కమిషన్ ముందు హాజరవడం నిష్ప్రయోజనమని తాను భావిస్తున్నట్టు తేల్చిచెప్పారు.

ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదు

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో నెలకొన్న కరెంటు కొరత, తీవ్ర విద్యుత్తు సంక్షోభం నేపథ్యంలో అప్పటి డిమాండ్ దృష్ట్యా వీలైనంత వేగంగా విద్యుత్తు కొనుగోలు చేయాల్సి వచ్చిందని కేసీఆర్ తన లేఖలో తెలిపారు. తెలంగాణకు సమీప రాష్ట్రాల్లో ఛత్తీస్‌గఢ్‌లో మాత్రమే మిగులు విద్యుత్తు ఉన్నదనీ, అందువల్లే అక్కడి నుంచి కరెంటు కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్తు సంస్థలు కొనుగోలు ఒప్పందం చేసుకున్నాయని వివరించారు. ఆనాడు తెలంగాణ దక్షిణ గ్రిడ్‌లో మాత్రమే ఉండటం, నేషనల్ గ్రిడ్‌తో అనుసంధానం కాకపోవడంతో, ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు సరఫరా చేసుకోవడం కోసం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద 2000 మెగావాట్లకు డెడికేటెడ్ కారిడార్ బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. పీజీసీఐఎల్ నిబంధనల ప్రకారం లాంగ్ టర్మ్ యాక్సెస్ ఒప్పందం చేసుకోవాలంటే, ఏదో ఒక పీపీఏ తప్పనిసరని, ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న పీపీఏ ఆధారంగా పీజీఐసీఎల్‌తో ఒప్పందం జరిగిందని వివరించారు. ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం, పీజీసీఐఎల్ కారిడార్ ద్వారా కరెంటు సరఫరా వ్యవహారాల్లో తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని స్పష్టంచేశారు.

ప్రభుత్వ విచక్షణ మేరకే యాదాద్రి, భద్రాది ప్లాంట్లు

దామరచర్లలో స్థాపించిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు, మణుగూరులో స్థాపించిన భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటుపై ఇప్పటి ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలు ఏమాత్రం సహేతుకం కావని కేసీఆర్ పేర్కొన్నారు. 'ఒక విద్యుత్తు కేంద్రాన్ని ఎక్కడ స్థాపించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విచక్షణకు సంబంధించిన విషయం. తెలంగాణ దక్షిణ ప్రాంతంలో ఉన్న మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఒక్క భారీ విద్యుత్తు కేంద్రం కూడా లేదు. ప్లాంటు నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ ఎంతో పెరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మధ్య మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాంతీయ సమతుల్యతను సాధించడం అనేది ప్రభుత్వాల ప్రాథమిక కర్తవ్యం. వీటిన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని దామరచర్లను యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణానికి ఎంపిక చేసింది' అని వివరించారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీతో అయితే రెండేండ్లలోనే ప్లాంటు నిర్మాణం పూర్తి చేసి ఇస్తామని బీహెచ్ఈఎల్ మాట ఇవ్వడం వల్లే అంగీకరించినట్టు పేర్కొన్నారు. 2017 సంవత్సరం దాకా సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడవచ్చని అప్పటి 12వ పంచవర్ష ప్రణాళిక పేర్కొన్నదని, కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించిందని తన లేఖలో ఉదహరించారు.

ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థల మధ్యే ఒప్పందాలు

ప్రభుత్వరంగ సంస్థలను ప్రోత్సహించడం కోసమే యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణాన్ని బీహెచ్ఈఎల్‌కు అప్పగించామని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలకు నామినేషన్‌పై పనులు అప్పగించవచ్చని చట్టం పేర్కొన్నదని, తెలంగాణనే కాకుండా దేశంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు బీహెచ్ఈఎల్‌కు నామినేషన్‌పై విద్యుత్తు ప్రాజెక్టులు అప్పగించాయని తెలుపుతూ వారి జాబితాను కేసీఆర్ బయటపెట్టారు. 'ఎంవోయూ కుదిరింది ఛత్తీస్‌గఢ్ సర్కారుతో. తెలంగాణ విద్యుత్తు సంస్థలు పీపీఏ చేసుకున్నది ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ కరెంటు సంస్థలతో. డెడికేటెడ్ లైన్ కోసం ఒప్పందం చేసుకున్నది కేంద్ర ప్రభుత్వ సంస్థ పీజీసీఐఎల్‌తో. థర్మల్ ప్లాంట్ల నిర్మాణం కోసం ఒప్పందం చేసుకున్నది బీహెచ్ఈఎల్‌తో. ఇందులో ఎక్కడా ప్రైవేటు సంస్థల ప్రమేయం లేదు. తెలంగాణ ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలు మరో ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలతో ఒప్పందం చేసుకున్నప్పుడు అవినీతి, దుబారా వంటి ఆరోపణలకు ఆస్కారమే ఉండదు' అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

నిరంతరాయ విద్యుత్తునిచ్చిన ఏకైక రాష్ట్రం

పదేండ్ల కింద తెలంగాణ అంధకారంలో ఉండగా, అప్పటి తమ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేసి వెలుగులు నింపిందనీ కేసీఆర్ తన లేఖలో సోదాహరణంగా వివరించారు. 'రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్ల పైచిలుకుకు చేరింది. అటు సరఫరా, పంపిణీ వ్యవస్థలు పటిష్ఠపడి సక్రమ విద్యుత్తు సరఫరా చేసే స్థాయికి ఎదిగింది. తద్వారా భారతదేశంలోనే నాణ్యమైన, నిరంతరాయ (24X7) కరెంటును అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ వినతికెక్కింది. 2014లో రాష్ట్రం ఆవిర్భవించిన నాడు తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదేండ్ల కాలంలోనే అది 2,349 యూనిట్లకు పెరిగింది' అని కేసీఆర్ అంకెలతో సహా కళ్లకు గట్టారు. తెలంగాణలో ఉన్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఆ సందర్భంలో రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలను పరిగణనలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం చేపట్టిన చర్యలను, సాధించిన ఫలితాలను అభినందించాల్సింది పోయి జస్టిస్ నర్సింహారెడ్డి విమర్శలు చేయడం తన కెంతో బాధ కలిగించిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2015లో తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉండగా విద్యుత్తు అంశాలపై కొన్ని ఆరోపణలు చేసారని, వాటిని ఈఆర్సీ తోసిపుచ్చిందని, దాంతో అప్పుడు ఆయన అప్పీలుకు కూడా వెళ్లలేదని, పదేండ్ల తర్వాత, తాను సీఎం అయ్యాక ఇప్పుడు చట్టవిరుద్ధంగా, రాజకీయ కక్ష సాధింపుతో విచారణకు ఆదేశించారని కేసీఆర్ తప్పుబట్టారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి రిటైరైనప్పటికీ జస్టిస్ నర్సింహారెడ్డి తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని, విచారణ పూర్తికాకముందే తీర్పు ప్రకటించినట్టుగా మాట్లాడారని, అందువల్ల కమిషన్ బాధ్యతల నుంచి ఆయన స్వచ్ఛందంగా వైదొలగాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.

చిట్‌చాట్ అంటూ సమాచారం

మాట్లాడబోరని వర్తమానం

- కేసీఆర్ లేఖపై జస్టిస్ నర్సింహారెడ్డి తర్జనభర్జన

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): శనివారం ఉదయం 10:45 గంటలు. కేసీఆర్ ప్రతినిధి ఒకరు ఆయన రాసిన లేఖను తీసుకొని హైదరాబాద్‌లోని బీఆర్కేభవన్‌లో ఉన్న విచారణ కమిషన్ కార్యాలయానికి వచ్చారు. అక్కడున్న సిబ్బందికి లేఖను అందజేసి వెళ్లిపోయారు. సరిగ్గా ఉదయం 11:00 గంటల సమయంలో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కార్యాలయానికి చేరుకున్నారు. మీడియా ప్రతినిధులు వీడియోలు, ఫొటోలు తీయడం మొదలెట్టారు. కేసీఆర్ రాసిన లేఖ అందిన విషయాన్ని ఆఫీసు సిబ్బంది జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డికి వివరించారు. ఆయన కేసీఆర్ రాసిన లేఖను అందుకున్నారు. మధ్యాహ్నం 1:36 గంటల ప్రాంతంలో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తారంటూ అనధికారిక వర్తమానం అందింది. ఒకరి వెంట ఒకరు సాక్షి, ఆంధ్రజ్యోతి, ఈటీవీ, వీ6, వెలుగు, హెచ్ఎంటీవీ, నమస్తే తెలంగాణ ప్రతినిధులంతా ఆఫీసుకు చేరుకున్నారు. మీడియా ప్రతినిధుల రాక సమాచారాన్ని ఆఫీసు సిబ్బంది ద్వారా తెలుసుకున్న నర్సింహారెడ్డి స్పందించాలా.. వద్దా.. అంటూ కాసేపు తర్జనభర్జన పడ్డారు. ఆఖరుకు జస్టిస్ మాట్లాడరంటూ ఆఫీసు సిబ్బంది వర్తమానం అందించగా, మీడియా ప్రతినిధులు వెనుదిరగాల్సి వచ్చింది. ఆఖరుకు మధ్యాహ్నం 2:20 గంటల తర్వాత కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.

కేసీఆర్‌పై కుట్రలు చేస్తే ఉద్యమిస్తాం: బీఆర్ఎస్వీ

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 15: కేసీఆర్‌పై కుట్రలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్వీ హెచ్చరించింది. కేసీఆర్‌పై చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీఆర్ఎస్వీ నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ కమిషన్ సాకుతో కేసీఆర్ ప్రతిష్టను తగ్గించేలా వ్యవహరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్ కుట్రపూరిత విధానాలు అవలంబిస్తున్నదని ఆరోపించారు.

నష్టమొచ్చే పని కేసీఆర్ చేయరు

- అవగాహన లేక అభాండాలా?
- 2 ప్రభుత్వాల మధ్య ఒప్పందాల్లో అవినీతి ఆస్కారమే ఉండదు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు నష్టం వాటిల్లే పనిని కేసీఆర్ ఎన్నడూ చేయరని విద్యుత్తుశాఖ మంత్రి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. సబ్ క్రిటికల్‌కు, సూపర్‌క్రిటికల్‌కు తేడా తెలియని వాళ్లు కూడా తమపై నిందలేస్తే ఎలా సహిస్తామని ప్రశ్నించారు. రెండు ప్రభుత్వాల మధ్య, ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందాల్లో అవినీతికి ఆస్కారమే ఉండదని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే విద్యుత్తు కొనుగోళ్ల వ్యవహారంపై కమిషన్ వేసిందని విమర్శించారు. ఆ కమిషన్‌కు కేసీఆర్ శనివారం రాసిన 12 పేజీల సుదీర్ఘ లేఖలో అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో టీ న్యూస్ చానల్‌లో జగదీశ్‌రెడ్డి వివిధ అంశాలపై వాస్తవాలను వెల్లడించారు. విద్యుత్తు కొనుగోళ్లపై సమగ్ర విచారణ చేయాలని అసెంబ్లీ సాక్షిగా తామే డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ 8వ చాప్టర్‌ను బయటపెట్టిన తెలంగాణ బిడ్డగా జస్టిస్ నర్సింహారెడ్డి అంటే తమకు వ్యక్తిగతంగా గౌరవం ఉన్నదని పేర్కొన్నారు. ఈ నెల 11న విలేకరుల సమావేశంలో తమ ప్రభుత్వాన్ని నిందించే విధంగా జస్టిస్ నర్సింహారెడ్డి వ్యాఖ్యలు చేశారని, ఇరువర్గాల అభిప్రాయాలను వినకముందే పీపీఏల్లో అవకతవకలు జరిగాయని రాజకీయ పార్టీ నాయకుల్లాగా మాట్లాడటాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ కమిషన్ ఇలా వ్యవహరించలేదని మండిపడ్డారు. కమిషన్‌కు భయపడేవాళ్లమే అయితే తాము అసెంబ్లీలో జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలని ఎందుకు డిమాండ్ చేస్తామని ప్రశ్నించారు. కమిషన్ వ్యవహరించిన తీరే సరిగా లేదని మండిపడ్డారు.

నాడు విద్యుత్తు కొనుగోళ్లపై దురుద్దేశాలు ఆపాదించి..

ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి టీడీపీ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి ఈఆర్సీకి తన అభ్యంతరాలు తెలిపిన విషయాన్ని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. నాడు రేవంత్‌రెడ్డి లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే తెలంగాణ విద్యుత్తు సంస్థల ప్రతిపాదనలకు ఈఆర్సీ ఆమోదముద్ర వేసిందని తెలిపారు. నాడు రేవంత్‌రెడ్డి ఈఆర్సీ నిర్ణయాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలుంటే ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు లేదా సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదన్నారు.

రేవంత్ అట్టర్ ఫ్లాప్

కమీషన్లు తీసుకోవడం, కమిషన్లు వేయడమే కాంగ్రెస్ తీరు: బాల్క సుమన్

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, రేవంత్‌రెడ్డి అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రి అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ ఆరోపించారు. కమీషన్లు తీసుకోవడం, కమిషన్లు వేయడం.. కాంగ్రెస్ సర్కారు తీరు గా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీపైన విద్వేషంతో వ్యవహరిస్తున్నదని విమర్శించారు. శనివారం తెలంగాణభవన్‌లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీ రాకేశ్‌కుమార్‌తో కలిసి బాల్క సుమన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నదని గుర్తుచేశారు. ఏ శాఖలో కూడా పరిపాలన సరిగా సాగడంలేదని చెప్పారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే సమయంలోనూ ఆ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఒక్క సమీక్ష నిర్వహించలేదని మండిపడ్డారు.

ఏ శాఖపైనా సమీక్ష లేదు..

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా సీఎం రేవంత్ ఇంత వరకు ఆ శా ఖపై సమీక్ష నిర్వహించలేదని బాల్క సుమన్ మండిపడ్డారు. వానకాలం సీజన్ రైతు బంధు వేయడం ఇంకా ప్రభుత్వం ప్రారంభించలేదని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, సీఎం సొంత జిల్లాలోనే పట్టపగలు ఒక వ్యక్తిని కొట్టి చంపారని తెలిపారు.

రాజకీయ డ్రామాలో పావుగా జస్టిస్ నర్సింహారెడ్డి

- మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న రాజాకీయ డ్రామాలో జస్టిస్ నర్సింహారెడ్డి పావుగా మారారని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. కేసీఆర్ కీర్తిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మసిపూయాలనే రాజకీయ దుగ్ధతోనే విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై చట్ట విరుద్ధమైన విచారణ కమిషన్ వేశారని ధ్వజమెత్తారు. కండ్ల ముందు కనిపిస్తున్న వాస్తవాలని కాదని కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టుగా కమిషన్ పనితీరు సాగుతున్నదని ఆరోపించారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను రాజకీయ కమిషన్‌గా ఆయన అభివర్ణించారు.

ఉపాధి కరువై మరో నేతన్న బలి

- రైలు కింద పడుకొని బలవన్మరణం
- కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఘటన

కొత్తపల్లి, జూన్ 15: నేతన్నల ఆకలిచావులు మళ్లీ మొదలయ్యాయి. కాంగ్రెస్ సర్కారు ప్రోత్సాహం లేక, ఉపాధి కరువై, బతుకుభారమై ఇటీవలే పలువురు కార్మికులు బలవన్మరణం చెందగా.. తాజాగా కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రైలు పట్టాలపై పడుకొని మరో కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్తపల్లి పట్టణంలోని రెడ్డిరామయ్యపల్లిలో నివాసం ఉండే బొల్లబత్తిని వెంకటేశం (63)కు భార్య ఇందిర, కొడుకు రంజిత్, కూతురు సౌమ్య ఉన్నారు. భార్య ఇంటివద్దే ఉంటున్నది. కొడుకు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగవేటలో ఉన్నాడు. కూతురు సౌమ్య ఎంబీఏ చదువుతున్నది. పదేండ్లుగా వెంకటేశం సిరిసిల్ల పట్టణంలో పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇంతలో.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు నెలలుగా పవర్‌లూం కార్మికులను పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఉపాధి కరువై.. కుటుంబ పోషణ భారమై రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. రోజూ సిరిసిల్లకు వెళ్తూ ఏం పని దొరక్క వచ్చేవాడని, కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని తరచూ బాధపడేవాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం పనికోసం సిరిసిల్ల వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పిన వెంకటేశం.. కొత్తపల్లి రైల్వేస్టేషన్ పట్టాలపై శవమై కనిపించాడు. శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అడ్రస్ గుర్తించి జీఆర్‌పీ పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇంటికి పెద్దదిక్కైన వెంకటేశం ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇక తమకు దిక్కెవరున్నారు? కూతురు పెండ్లి ఎలా చేయాలి? అంటూ భార్య ఇందిర రోదించింది. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నది.

బొల్లబత్తిని వెంకటేశం (ఫైల్)

ముగ్గురు రైతుల ఆత్మహత్య

- బిగుబడి రాక.. అప్పులు తీరక తీవ్ర మనస్తాపంతో బలవన్మరణం
- ములుగు, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఘటనలు

గోవిందరావుపేట/పలిమెల/రామడుగు(చొప్పదండి), జూన్ 15: పంట దిగుబడి రాక, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్రమనస్తాపంతో రాష్ట్రంలో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు ములుగు, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాకు చెందిన చిలుకపాటి సాంబశివరావు (46) తన పదెకరాల్లో పంట పండిస్తున్నాడు. మూడేండ్ల నుంచి పంట సరిగా పండక అప్పులపాలయ్యాడు. గత యాసంగిలో సాగుచేసిన వరి పంట కూడా దిగుబడి రాక మనస్తాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో ఆయన భార్య బంధువుల ఇండ్లల్లో, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం మధ్యాహ్నం పస్రా సమీపంలోని చల్లగొర్ర వద్ద సొంత పొలంలో పురుగు మందు తాగి విగత జీవిగా పడి ఉన్నాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు.

పురుషోత్తం దందెర (ఫైల్)

సాంబశివరావు చిలుకపాటి (ఫైల్)

కనుకయ్య కత్తెరపాక (ఫైల్)

భూపాలపల్లి జిల్లాలో పురుషోత్తం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేటకు చెందిన దందెర పురుషోత్తం (28) నిరుడు 1.20 ఎకరాల్లో మిర్చి పంట సాగుచేశాడు. ఆశించిన దిగుబడి రాక అప్పులపాలయ్యాడు. వీటిని తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై శనివారం పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన మహదేవపూర్ సామాజిక దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించాడు.

కరీంనగర్ జిల్లా దేశరాజుపల్లిలో..

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లికి చెందిన కత్తెరపాక కనుకయ్య(45) గ్రామంలో ఐదెకరాల భూమిని ఐదేండ్లుగా కౌలుకు తీసుకొని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిరుడు కురిసిన అకాల వర్షాలకు ఐదెకరాల్లో పంట నష్టం జరిగింది. పెట్టుబడి రాకపోవడంతో పాతవి, కొత్తవి కలిపి మొత్తం రూ.8 లక్షల అప్పు అయింది. ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది గత నెల 30న రాత్రి 11 గంటలకు కౌలుకు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. పొలానికి వెళ్లిన భర్త ఎంతకూ ఇంటికి రాకపోవడంతో అతని భార్య మణెమ్మతోపాటు కుటుంబ సభ్యులు వెళ్లి చూశారు. కనుకయ్యను వెంటనే కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మరణించాడు.

కమిషన్ ఏర్పాటు అజ్ఞానం

- తుంగబాలు

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ)/ఉస్మానియా యూనివర్సిటీ: విద్యుత్తు నియంత్రణ మండలి నిర్ణయాలపై ఎటువంటి కమిషన్లు ఏర్పాటు చేయకూడదనే ఇంగితం మరిచి కాంగ్రెస్ సర్కార్ జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఏర్పాటు చేయడం అజ్ఞానమో, అధర్మమో సీఎం రేవంత్‌రెడ్డికే తెలియాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు కొనుగోలు అంశంపై వేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీ విచారణ ఏకపక్షంగా, కక్షసాధింపు కమిషన్‌గా రూపాంతరం చెందిందని శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. గతంలో జస్టిస్ నర్సింహారెడ్డి భార్య ఇందిర ఉస్మానియా యూనివర్సిటీలో 2020 కొవిడ్ కాలంలో 311 చదరపు గజాల భూమిని ఆక్రమించే ప్రయత్నాన్ని సీఎం కేసీఆర్ అడ్డుకున్నారని పేర్కొన్నారు.

IN DEBTS RECOVERY APPELLATE TRIBUNAL AT KOLKATA
9, Old Post Office Street, 7th Floor,